తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శనివారం, 20.04.2024 పేజీలు : 08
Follow :





## కొనసాగుతున్న నామినేషన్ల సందడి


### పెద్దపల్లి పార్లమెంట్ స్థానానికి రెండో ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు

పెద్దపల్లి ఎంపీ స్థానానికి రెండో రోజు బీఆర్ఎస్ తరపున కొప్పుల ఈశ్వర్, అదే పార్టీ తరపున కొంకటి లింగమూర్తి మరొక సెట్,కాంగ్రెస్ తరపున గడ్డం వంశీ కృష్ణ తలా రెండు సెట్‌లు, నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని, ఇప్పటి వరకు మొదటి, రెండు రోజులు కలుపుకొని ఏడుగురు అభ్యర్థులు నామినేషన్ లు దాఖలు చేసినట్లు పెద్దపల్లి పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ముజమ్మిల్ ప్రకటనలో పేర్కొన్నారు.

పెద్దపల్లి,ఏప్రిల్ 19(జనంసాక్షి) :

# అవినీతి రహిత పాలన అందిస్తా..

### కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ బాధ్యతలు స్వీకరించిన ఇందుప్రియ



### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):** కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గా గడ్డం ఇందుప్రియ బాధ్యతలను స్వీకరించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ ఛాంబర్ లో బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మహమ్మద్ అలీ షబ్బీర్ ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి మున్సిపల్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. మున్సిపాలిటీలో అవినీతి రహిత పాలన అందిస్తామని, నాలుగేళ్ళ 3 నెలల అవినీతి పాలనకు చరమగీతం పాడాతామని తెలిపారు. మున్సిపాలిటీలో సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి పెడతా మన్నారు. త్వంలో సీఎం రేవంత్ రెడ్డితో కామారెడ్డి మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి సమావేశమవుతామన్నారు.రాబోయే 8 నెలల్లో బెస్ట్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దు తామన్నారు .మున్సిపాలిటీలో ప్రజలకు సరిపడా నీళ్లు రావడం లేదని, ఎక్కడ కూడా నీటి సమస్య రాకుండా చూస్తామన్నారు.ఎన్నికల తర్వాత సీఎం సమక్షంలో మిషన్ భగీరథ అధికారులతో సమావేశం నిర్వహించి తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని,ఇందిరాగాంధీ స్టేడియంలో 24 గంటల లైటింగ్ సౌకర్యం కల్పించి జాతీయ స్థాయి స్టేడియంకు కావాల్సిన వసతులు కల్పిస్తామన్నారు.పట్టణంలో తాను చదువుకున్న ప్రభుత్వ బాలుర పాఠశాల కూలిపోయే స్థితిలో ఉందని,2-3 కోట్ల వ్యయంతో నూతన పాఠశాల నిర్మాణం చేపడతామని,పాఠశాలకు కావాల్సిన ఇతర వసతులు సొంత డబ్బుతో ఏర్పాటు చేస్తామన్నారు.కామారెడ్డిలో ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తాంనూతన రైల్వే బ్రిడ్జిను ఏర్పాటుకు శ్రీకారం చుడతామన్నారు.రైల్వే అధికారుల సమన్వయంతో ముందుకు వెళ్తామన్నారు. 10 వేల కోట్ల మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని 8 లక్షల కోట్ల అప్పుతో చేతిలో చిప్ప కెసిఆర్ పెట్టారని ఆరోపించారు.రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఇప్పటికే 5 గ్యారెంటీలు పూర్తి చేసామని,90 రోజుల్లో 31 వేల ఉద్యోగాలిచ్చి చరిత్రలో నిలిచామని,ఎన్నికల కోడ్ తర్వాత మరొక 50 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని

మిగతా 2లో..

# 'ఉపాధి' పనులలో అపశృతి

### మట్టిపెళ్లలు పడి ముగ్గురు మహిళలకు గాయాలు







- ఆసుపత్రికి తరలింపు
- క్షతగాత్రులను పరామర్శించిన ఎంపీడీవో జడ్పిటిసి

**సుల్తానాబాద్,ఏప్రిల్ 19(జనం సాక్షి) :** మండలంలోని సుద్దాల గ్రామంలో గల పెద్ద కుంటలో పనిచేస్తున్న ఉపాధి హామీ పనులలో అపశృతి చోటు చేసుకోవడంతో ముగ్గురు మహిళలకు స్వల్ప గాయాలు కావడంతో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. వివరాలు లోకి వెళితే సుద్దాల పెద్ద కుంట వద్ద దాదాపు 160 మంది ఉపాధి హామీ మహిళలు పనిచేస్తుం డగా కట్టమీద నుండి మట్టి పెళ్ళ లు ఒకేసారి దొర్లడంతో ఆందోళనకు గురైన మహిళలు క్రిందకు జారి పడిపోవడంతో ఆవు నూరి తార కలవల లింగమ్మ బుర్ర స్వరూప లకు స్వల్ప గాయాలు అయ్యాయి. సంఘటన వివ రాలు తెలిసిన వెంటనే ఎంపీడీవో దివ్యదర్శన రావు సంఘటన స్థలానికి చేరుకొని తన సొంత కారులో గాయాలైన ఉపాధి హామీ మ హిళలను సుల్తానా బాద్ ప్రభుత్వాసుపత్రికి తర లించారు. మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు ఎంపీడీవో దివ్యదర్శనరావు తెలి పారు. సంఘటన స్థలానికి జడ్పీటీస మినుపాల స్వరూప ప్రకాష్ రావు చేరుకొని గాయాల పాలైన మహిళలను పరామర్శించారు.



# గడువులోగా పనులు పూర్తి చేయాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (జనంసాక్షి)**

అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద మంజూరైన పనులను జూన్ 10 లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. శుక్రవారం రా జంపేట మండలం లోని ఆరెపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, ఆరెపల్లి తండా పాఠశాలలను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సాధ్యమైనంత తక్కువ ఖర్చుతో గ్రామా సమాఖ్యల ఆధ్వర్యంలో పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పాఠశాలలో త్రాగు నీరు, టాయిలెట్స్ వంటి మౌలిక వస తులు, చిన్న చిన్న మర్మమతులను చేపట్టి పూర్తిచేయాలని పాఠశా ప్రధానోపాధ్యాయులు, ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇరిగేషన్ డీఈ సుష్మాపై రెడ్డి, ఏఈ ఆనందం, ఎంఈఓ రామస్వామి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు లత తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

### వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు

**హుజరాబాద్, ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** హుజురాబాద్ మండలం సింగాపూర్ లోని వొడితల ప్రణవ్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు నాయకులు, మహిళలు టిపిసిసి ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి వొడితల ప్రణవ్ కండువాలు కప్పి కాంగ్రెస్ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ చూట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీలోని నాయకులు, కార్యకర్తలందరూ కలిసి కట్టుగా పని చేయాలన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో పార్టీ అభ్యర్థికి మన నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీని తీసుకువచ్చే దిశగా ముందుకు సాగాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో గునిగంటి శ్రీనివాస్, ముక్క శ్రీనివాస్, సందమల్ల రాజమొగిళి, జూపాక నర్సింగం, ముక్క రమేష్, ముక్క రఘుపతి, ముక్క మధు, గునిగంటి అశోక్, పిట్టల



రవి, పిట్టల సమ్మయ్య, సందమల్ల సంపత్, బంటు రాజమల్లు, ముక్క ఐలయ్య, కాతం లక్ష్మి, సందమల్ల రాణి, బంటు సరోజన, ముక్క సబిత, సందమల్ల సుజాత, గునిగంటి లలిత లతో తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్లూరి విజయ్ కుమార్, నాయకులు మ్యాకల దుబాసి బాబు తదితరులు పాల్గొన్నారు. తిరుపతి, సందమల్ల బాబు, నరేష్, బత్తిని రవీందర్, కిరణ్ రెడ్డి, దుబాసి బాబు పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగంపై కళా ప్రదర్శనలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (జనంసాక్షి).** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్ట్రోరల్ పాటిస్పేషన్ (స్వీప్)కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఓటు హక్కు వినియోగంపై వేములవాడలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు.వారు పాటల ద్వారా ఓటు హక్కు వినియోగంపై వివరిస్తూ ఓటు హక్కు మన అందరి హక్కు అని, రాజ్యాంగం ద్వార కల్పించిన ఓటు హక్కును భారత దేశంలోనీ పౌరులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కళాకారులు అవగాహన కల్పించారు.రాష్ట్రంలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న ఓటర్లు విధిగా తమ ఓటు హక్కు వినియోగించుకొని రాజ్యాంగ బద్దంగా వ్యవహరించాలని ఆట పాటల ద్వారా కళ ప్రదర్శనను ఇచ్చి ప్రజలలో ఓటు హక్కుపై అవగాహనను కలిపించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి టీమ్ లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య,పుదూరి సంజీవ్, ఝాన్సీ, లావణ్య ,కిన్నెర శ్రీలత, శిరీష పాల్గొన్నారు.

## తోటి మిత్రురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**రుద్రంగి ఏప్రిల్ 19 (జనం సాక్షి)** ఎస్ఎస్సి 2002 - 03 బ్యాచ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ రుద్రంగి వారి ఆధ్వర్యంలోరుద్రంగి మండల కేంద్రంలో శుక్రవారం గ్రామంలో చదివిన ఎస్ఎస్సి 2002 - 03 బ్యాచ్ పూర్వ విద్యార్థులు వారితో కలిసి విద్యను అభ్యసించిన శైలజ భర్తకు ప్రమాదవశాత్తు బైక్ ప్రమాదంలో తలకు గాయాలు అయిన విషయం తెలుసుకున్న ఎస్ఎస్సి 2002-03 బ్యాచ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ రుద్రంగి విద్యార్థులువారి తోటి మిత్రురాలు కుటుంబానికి 50 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...కలిసి చదువుకున్న తోటి మిత్రులకు ఆపద సమయంలో సహాయం అందించాలనే లక్ష్యంతో మిత్ర బృందం కలిసి ఎస్ఎస్సి బ్యాచ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందిని గత15 ఆగస్టు 2023 నుండి మిత్రులందరి సహకారంతో ప్రతి నెల 100 రూపాయల పొదుపు చేసి తోటి మిత్రులకు ఆర్థిక ఇబ్బందులతో ఉన్న కుటుంబానికి ఈ ఫౌండేషన్ నుంచి ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు.

## మాంసం విక్రయాలపై అనుమతి తీసుకోవాలి తాసిల్దార్ సురేష్



**ముస్తాబాద్ ఏప్రిల్ 19 ( జనం సాక్షి)** ముస్తా బాద్ మండల కేంద్రంలోని అనారోగ్యానికి గురైన ,చచ్చిపోయిన గోర్లను మేకలను కోసకొంటూ అమాయక.ప్రజలకు ,పొట్టేలు మాంసవ ని విక్రయిస్తున్నారు,మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో, మాంస విక్రయాలపై ప్రభుత్వ అనుమతులు పొందాలని తాసిల్దార్ ప్రత్యేక అధికారి సురేష్ అన్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ సురేష్ మాట్లాడుతూ మండల పశు వైద్య అధికారి స్టాంపింగ్ పొందిన జీవాలను మాత్రమే వధించాలన్నారు అనారోగ్యంగా ఉన్న జీవోలను మాత్రమే అనుమతించవద్దు మాంసం విక్రయదారులకు ప్రభుత్వ నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నిబంధనలు అమలు చేయాలని అంటూ మండల పశువద్యాధికారిని కోరినట్లు తెలిపారు మాంసం విక్రయ దారులు ప్రభుత్వ అనుమతులు లేకుండా జీవాలను వధిస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు

## ముస్తాబాద్ లో ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం జోరుగా ఉంది

**ముస్తాబాద్ ఏప్రిల్ 19 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో, ప్లాస్టిక్ కవర్ రా వ్యాపారం జోరుగా ఉందని మండల ప్రజలు అంటున్నారు, గ్రామపంచాయతీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆరోపణ మాత్రం వినబడుతున్నాయి, మండలంలోని వివిధ దుకాణదారులు ప్లాస్టిక్ కవర్ల వ్యాపారం జోరుగా నడుస్తుందని ప్రజలు అంటున్నారు, దీనిపై మేజర్ గ్రామపంచాయతీ అధికారులు, టీ తాగే గ్లాసులు, నిషేధించాలని ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని ప్రజలకు న్యాయం చేయాలని మండల ప్రజలు పంచాయతీ కార్యదర్శి గారిని కోరుతున్నారు

## సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**శంకరపట్నం, ఏప్రిల్ 19(జనం సాక్షి):**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఏసీ డిపిఓ అరవింద అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా, మానకొండూరు నియోజకవర్గం, శంకరపట్నం మండలంలోని, కన్నాపూర్ గ్రామంలో గల ఐ సి డి ఎస్ అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ అభియాన్, ప్రీ స్కూల్ చిన్నారులతో ఆక్టివిటీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి హాజరైన ఏసీడీపీఓ అరవింద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ మహిళల రక్షణ చిన్నారుల రక్షణ ధ్యేయంగా ప్రభుత్వాలు సేవలు అందిస్తున్నాయని అర్హులైన ప్రతి ఒక్కరు అంగన్వాడీ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పోషన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో ఐదు సంవత్సరాలలోపు చిన్నారులకు ప్రీస్కూల్ ఆక్టివిటీ, చిన్నారుల ఎదుగుదల గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య రక్షణ తోపాటు పౌష్టిక ఆహారంపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ స్రవంతి, డాక్టర్ శ్వేత, అంగన్వాడి టీచర్లు గాజుల కాంత, కాటం రాజమణి, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతి లేని శ్రీ హర్ష కోచింగ్ సెంటర్ ను మూసివేయాలి జి సురేష్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 18 (జనం సాక్షి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలో పి డి ఎస్ యు ముఖ్య నాయకుల సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పి డి ఎస్ యు రాష్ట్ర కోశాధికారి జి సురేష్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్నటువంటి విద్యార్థుల పరీక్షలు ముగియడంతో అలాంటి విద్యార్థులకు వలవేయడానికి కొన్ని ఎంసెట్ కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయి అందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాల ఎదురుగా కమర్షియల్ బిల్డింగులో ఎలాంటి అనుమతి లేకుండా శ్రీ హర్ష కోచింగ్ సెంటర్ ను ఎలాంటి అనుభవం లేని వ్యక్తులు నిర్వహిస్తున్నారని, ఈ కోచింగ్ సెంటర్ గతంలో డిఎస్పి కార్యాలయం ఎదురు కాలనీలో ఉండేది అక్కడనుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇక్కడికి మార్చడం జరిగిందన్నారు. విద్యార్థి సంఘ నాయకులు వెళ్లి కోచింగ్ సెంటర్ యాజమాన్యం తొ మాట్లాడగా మీకు అనుమతి ఉందా అని అడిగితే లేదని, అప్లై చేశామని చెప్తున్నారని తెలిపారు. షిఫ్టింగ్ అనుమతి ఉందా అని అడిగితే లేదని చెప్తున్నారని, మరో ఇరవై రోజులు అయితే విద్యార్థులకు తరగతులు కూడా పూర్తి అవుతాయని, ఈ కోచింగ్ సెంటర్ లో మ్యాస్, కెమిస్ట్రీ ఇద్దరు లెక్చరర్ల తోనే నడిపిస్తున్నారని, ఫిజిక్స్ లెక్చరర్ కోసం మాట్లాడుతున్నామని,త్వరలో వస్తాడని చెప్తున్నారన్నారు. ఈ కోచింగ్ సెంటర్ కు సంబంధించి ఫీజు నియమ నిబంధనలు లేకుండావేలాది రూపాయలు విద్యార్థుల నుండి తీసుకుంటూనే చాలా నష్టం వస్తుందని యాజమాన్యం చెప్తున్నారన్నారు. మేము అనుకున్నంత విద్యార్థులు రాలేరనే విషయం కూడా చెప్తున్నారని, అంటే ఈ కోచింగ్ సెంటర్ లాభాల కోసమే కానీ విద్యార్థుల శ్రేయస్సు కోసం కాదని వారి మాటల్లోనే అర్థమవుతోందన్నారు. వీరికి లాభాలు లేవని కోచింగ్ సెంటర్ ను మధ్యలోనే ఆపేసి వెళ్లిపోతే విద్యార్థులకు అన్యాయం జరుగుతుంది కాబట్టి విద్యాశాఖ అధికారులు ఇలాంటి కోచింగ్ సెంటర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్ ను మూసివేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలాజీ, రవి, అఖిల్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలి వెంకట్ గౌడ్




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 19 (జనం సాక్షి)**సిపిఎం కామారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం సిపిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన పదేండ్ల కాలంలో దేశంలోని రైతులు,ప్రజలు, కార్మికులు, వృత్తిదారుల వ్యతిరేక విధానాలను అవలంబించిందని, పెట్టుబడుదారుల ఆస్తులు పెరగడం కోసం దాని విధానాలను మార్చుకుందని, ఒకవైపు దేశంలోని పేదరికాన్ని నిర్మూలించకుండా, నిరుద్యోగాన్ని నివారించకుండా, ఆకలి చావులను అరికట్టకుండా , రైతులకు కనీస మద్దతు ధర కల్పించకుండా , కార్మిక చట్టాల్ని రక్షించకుండా, మహిళలపై జరుగుతున్న దాడులను ,అత్యాచారులను, హింసలను, అరికట్టకుండా , దేశంలోనే ఓబీసీలలో కులగణన చేయకుం డా ,బడ్జెట్ కేటాయించకుండా బిజెపి పాలన కొనసాగిం చిందని.తిరిగి మళ్ళీ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయ త్నం చేస్తుందన్నారు. దేశంలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయకుండా ప్రజల్లోని సున్నితమైన అంశాలను తీసుకొని భావాద్వేగాలని రెచ్చగొట్టి మతోన్మాదం పేరు మీద కార్మిక పోరాటాలను,ప్రజా పోరాటాలను,రైతు పోరాటాలను అణిచివేస్తుందని, ప్రజాస్వామ్య వ్యవస్థకి, రాజ్యాంగానికి, ఫెడరలిజానికి,దేశ భవిష్యత్తుకు బిజెపి విధానాల ద్వారా ప్రమాదం వచ్చిందన్నారు. ఇప్పటికే ప్రభుత్వ రంగా సంస్థలను అమ్మేసిందని.మళ్లీ బిజెపి గెలిస్తే ఈ దేశాన్ని తాకట్టు పెడుతుందని. భారతదేశం చాలా ప్రమాదంలో ఉందని.ప్రజలు చాలా ఇబ్బందుల్లో ఉన్నారని. భారతదేశం రక్షించబడాలంటే, భారతదేశ ప్రజలు కాపాడబడాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కార్పొరేట్ మతోన్మాద బీజేపీని ఓడించాలని ప్రజల ఆలోచించి కార్పొరేట్ మతోన్మాద బిజెపిని ఓడించే లౌకిక వామపక్ష శక్తులను అభ్యర్థులను బలపరచాలని దేశంలోని ప్రజా, కార్మిక,రైతాంగ సమస్యలు పట్టించుకోకుండా కార్పొరేట్లకు ఊడిగం చేయడానికి బీజేపీ విధానాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్, జిల్లా కోర్ కమిటీ సభ్యులు మోతిరాం నాయక్ , సురేష్ గోండ, చంద్రశేఖర్ నర్సింలు, అరుణ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

## సమాజంలోని కవులు, కళాకారులు సామాజికవేత్తలను సన్మానించడం



**గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) :** బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ అనేది సేవే లక్ష్యం తన తండ్రి పేరు మీద బూస శ్రావణి, ప్రదీప్ దంపతులు ఏర్పాటు చేయడం జరిగింది.మొదటి వార్షికోత్సవంలోనే ఇంత ఘనంగా గొప్ప సేవలు చేయడం హర్షించదగ్గ విషయమని సమాజంలోని కవులను, కళాకారులను, రచయితలను సామాజికవేత్తలను, విద్యావేత్తలను, వైద్య రత్నాలను, కార్మిక నాయకులను, కర్షకులను, పత్రిక విలేకరులను అన్ని వర్గాల వారిని గుర్తించి అవార్డులు ఇచ్చి సన్మానించడం చాలా అద్భుతమని అవార్డు గ్రహీతలు కొనియాడారు.బూస లక్ష్మయ్య ట్రస్ట్ చైర్మన్ శ్రావణి-ప్రదీప్ దంపతులు మాట్లాడుతూ తమ సంపాదనలో నుంచి 10 శాతాన్ని పేద విద్యార్థులకు,ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న కళా కారు లకు ఆపదలో ఉన్న వారికి ఉపయోగిస్తామని సేవా కార్యక్రమాలు చేసే వారిని కూడా తమ ద్వారా అభినందిస్తు అవార్డులు ఇచ్చి సత్కరిస్తున్నామని అన్నారు.100 మంది అవార్డు గ్రహీతలకు బుస లక్ష్మయ్య ట్రస్ట్‌కు గర్వకారణం అన్నారు. సమాజంలోని పేదవారికి అండగా నిలవాలని సదుద్దేశంతో వీలైనంత సహాయం అందిస్తామని తెలిపారు.తన తండ్రి బూస లక్ష్మయ్య నామము పదికాలాలపాటు చిరస్థాయిగా ఉండాలని వారి పేరు మీద ట్రస్ట్ నెలకొల్పడం జరిగిందన్నారు. కళాకారులకు ప్రోత్సహించే ఉద్దేశంతో వారందరికీ 50 వేల రూపాయలు చెక్కు అందజేయడం జరిగింది.రసజ్ఞ నవోదయ స్కూల్లో చదువుతున్న విద్యార్థిని రసజ్ఞలిను ఒక సంవత్సరం పాటు దత్తత తీసుకొని ఈ సంవత్సరమయ్యే ఖర్చు బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ సహాయం చేస్తుందని 5000 రూపాయల చెక్కును ఈరోజు అందజేయడం జరిగింది.. మంథని నియోజకవర్గానికి చెందిన విలాసాగర్ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు 5000 రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్పర్సన్ బుస శ్రావణి, భూస ప్రదీప్, హరిహర పుత్ర పోరండ్ల ప్రవీణ్ కుమార్. సామాజికవేత్త దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య, గుమ్మడి భీష్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సైనికుల ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్



**గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) :** తేదీ:20.04.2024 శనివారం రోజున శ్రీచైతన్య డిఫెన్స్ అండ్ స్పోర్ట్ అకాడమీ ఆధ్వర్యంలో డిఫెన్స్..పారామిలిటరి విభాగాలలో ఉద్యోగాల కొరకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు 8 మంది డాక్టర్స్, మాజీ సైనికుల ఆధ్వర్యంలో దాదాపు 18 రకాల మెడికల్ టెస్టులు పూర్తిగా ఉచితంగా నిర్వహించడం జరుగుతుంది.ఈ అవకాశాన్ని 10వ తరగతి, ఇంటర్మీడియట్ పూర్తి అయిన విద్యార్థులు, పారామిలిటరి (ఎస్ఎస్‌సీ-జీడీ), డిఫెన్స్ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్న ప్రతి ఒక్క అభ్యర్థి సద్వినియోగం చేసుకోవాలని అకాడమి ప్రిన్సిపల్ పల్లె శ్యాం సుందర్‌రెడ్డి తెలిపారు. మెడికల్ టెస్టులు చేయు స్థలం ప్రభుత్వ జూనియర్ కాలేజీ, గోదావరిఖని రిజిస్ట్రేషన్ కోసం ఈ క్రింది నెంబర్లకు సంప్రదించగలరు. 8309435264, 9055644400, 8886304040, 9652615525.

# ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

## ఏఐకేఎంఎస్ నాయకులు చంద్రయ్య




**రామగుండం, ఏప్రిల్ 19, (జనంసాక్షి) :** అంతర్గం మండ లంలోని ఆయా గ్రామాలలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు. కనీస సౌకర్యాలు కల్పించాలని సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసి పార్టీ అనుబంధ సంగం ఏఐకెఎంఎస్ నాయకులు. మేరుగు చెంద్రయ్య కోరారు. ఈ మేరకు శుక్రవారం ఉపాధి హామీ కూలీల సమస్యలపై ఎంపిడిఓ కు వినతిపత్రం ఇచ్చి మాట్లాడారు. ఉపాధి కూలీలతో ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 10 గంటల వరకు పని చేయాల్సిన కార్మికులను. మధ్యాహ్నం 1గంట వరకు చేయటంతో ఎండ తీవ్రత కారణంగా అనేక సమస్యలు ఉత్పన్నం అవుతాయని. అలాగే కూలీలకు అనేక సమస్యలు ఉన్నాయని వెంటనే వాటిని పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్లేష్. రమేష్. బూమేష్. రాజాకొమురయ్య. సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి బలవన్మరణం



**ఎల్లారెడ్డిపేట, ఏప్రిల్ 19, (జనంసాక్షి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాగట్లపల్లి గ్రామానికి చెందిన నెత్తేట్ల మల్లయ్య (55) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి తన పొలం వద్ద చెట్టుకు ఉరి వేసుకొని బలవన్మరణం చెందాడు. స్థానికుల వివరాలమేరకు మల్లయ్య గురువారం రాత్రి ఇంట్లో నుండి వెళ్లి తన పొలం వద్దకు వెళ్లాడు. శుక్రవారం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతికిన ఆచూకి లభించలేదు. స్థానికులు అతని పొలం దగ్గరలో ఉన్న ఓ చెట్టుకు ఉరి వేసుకొని మృతిచెందగా ఆ విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతునికి భార్య సత్తవ్వ, కుమారుడు అజయ్, కూతురు అమూల్య ఉన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీకి కార్మిక వర్గం గుణపాఠం చెప్పాలి

## ఐఎఫ్‌టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని ఐఎఫ్ టీయూ జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీని వాస్ సింగరేణి కార్మిక వర్గాన్ని కోరారు. శుక్రవారం ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమా వేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మోడీ సర్కార్ దేశంలో బడా పారిశ్రామిక వేత్త లకు తొత్తుగా మారారని తెలిపారు అనుకూల ప్రభుత్వాలకు ఓటు వేసి మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని ఆయన కోరారు. ఈ విలేకరుల సమావేశంలో నాయకులు ఎ. వెంకన్న, కే. రాజన్న, ఈ. నరేష్, బందు అశోక్, రాయనర్సు, వెంకటస్వామి, శ్రీనివాస్, శంకర్‌లు పాల్గొన్నారు.

# రేపు జరిగే ఐఎన్‌టీయూసీ మహాసభను విజయవంతం చేయండి

## యూనియన్ ప్రధాన కార్యదర్శి బీ. జనక్ ప్రసాద్

**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 19 (జనంసాక్షి) :** ఈ నెల 21న ఐఎన్‌టీయూసీ యూనియన్ మహాసభలు నిర్వహించడం జరుగుతుందని మినిమమ్ వేజ్‌బోర్డు చైర్మన్, యూనియన్ ప్రధాన కార్యదర్శి బీ. జనక్ ప్రసాద్ అన్నారు. ప్రెస్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 21న గోదావరిఖనిలోని బృందావన్ గార్డెన్స్‌లో ఉదయం 11గంటలకు ప్రారంభమవుతాయన్నారు. శంకర్‌నాయక్, ఎంఎ అక్రమ్, వికాస్ కుమార్,ఎట్టేం కృష్ణ, నాచగోని దశరథమ్‌గౌడ్, ప్రభాకర్ గౌడ్, కొంగర రవీందర్, బీ. పోచయ్య,పుట్ట రమేష్, కే. సదానందం, మంద రమేష్, నవీన్ కుమార్, అవినాశ్, ప్రయణ్ భాస్కర్, జి. అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో బయో మెట్రిక్ అటెండెన్స్‌కు సన్నాహాలు

సింగరేణిలో బయో మెట్రిక్ అటెండెన్స్‌కు సన్నాహాలు
దరఖాస్తులు ఆహ్వానించిన యాజమాన్యం

**గోదావరిఖని, ఏప్రిల్ 19, (జనంసాక్షి) :** సింగరేణి వ్యాప్తంగా ఉద్యోగుల హాజరును బయో మెట్రిక్ ద్వారా నమోదు చేయుటకు సింగరేణి యాజమాన్య సన్నాహాలు ప్రారంభించింది.సింగరేణి వ్యాప్తంగా ఉన్న 22 ఏరియా భూగర్భ గనులు, 17 ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టులతో పాటు ఏరియాలలో ఉన్న అన్ని సర్ఫేస్ డిపార్ట్‌మెంట్‌లు, జనరల్ మేనేజర్ కార్యాలయాలు, కార్పోరేట్ కార్యాలయంలో పని చేస్తున్న ఉద్యోగుల హాజరు 24 గంటలపాటు నిరంతరంగా బయో మెట్రిక్ ఆధారిత నమోదు చేసుటకు గాను ఆసక్తి గల సంస్థలను ఆహ్వానించింది. ఆసక్తి గల సంస్థలు కంపనీకి అవసరమైన తమ వద్ద అందుబాటులో ఉన్న అత్యుత్తమమైన సాంకేతికతో ఈ నెల 19 లోపు దరఖాస్తు చేసుకో సింగరేణి యాజమాన్యం కరోనా కంటే ముందే 2019 -20 ఆర్థిక సంవత్సరములోనే ఆరంబించడానికి ప్రయత్నం చేసింది. అయితే 2020 మార్చి నెలలో కరోనా మొదలవడంతో అప్పటి వరకు కొన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాలలో అమలు చేస్తున్న బయో మెట్రిక్ హాజరు కూడా ఆగిపోయింది.

సింగరేణి సంస్థ సి.ఎం.డి.గా బలరాం నాయక్ వచ్చిన తరువాత సంస్థలో ఉచిత మస్టర్లను అరికట్టేందుకు గాను బయో మెట్రిక్ హాజరు విధానాన్ని అమలు పరచాలని కొద్ది రోజుల ఉన్నతాధికారులకు సూచించడం జరిగింది.అందుకు అనుగుణంగానే ప్రస్తుత చర్యలు చేపట్టినట్లు తెలుస్తున్నది. ఈ విధానం అమలులోకి వచ్చినట్టయితే ఉచిత మస్టర్లను అరికట్టేందుకు అవకాశం ఉంటుందని పలువురుఅభిప్రాయపడుతున్నారు.అంతేకాకుండా బయో మెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేసేందుకు చేస్తున్న సన్నాహాల పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రిటైర్డ్ టీచర్ కోడిగూటి మొగిలి



**జమ్మికుంట, ఏప్రిల్ 19 ( జనం సాక్షి):** జమ్మికుంట పట్టణంలోని రిటైర్డ్ టీచర్, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ స్టేట్ కౌన్సిలర్, శాతవాహన యూనివర్సిటీ మాజీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, మాజీ జిల్లా గ్రంథాలయ శాఖ డైరెక్టర్ కోడి గూటి మొగులయ్య ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ బాధ్యులు వోడితల ప్రణవ్ ,కాంగ్రెస్ నాయకులు పొనగంటి మల్లయ్య.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దేశిని కోటి తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటు తో ఎద్దు మృతి



**రామగిరి, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన రైతు మాటేటి పర్వతాలు కు చెందిన ఎద్దు శుక్రవారం ఉదయం పొలం వద్ద పాము కాటు కు గురైంది.పాముకాటు కు గురైన విషయాన్ని స్థానిక పశువైద్యాధికారి దుర్గాప్రసాద్ కి తెలి యజేయగా వెంటనే స్పందించిన ఆయన తన సిబ్బందితో కలసి వైద్యం అందించారు. విషం శృతిమించడంతో ఎద్దు మృతి చెందింది.సుమారు అరవై వేల విలువ గల ఎద్దు మృతి చెందడం పట్ల రైతు మాటేటి పర్వతాలు ఆవేదన చెంది కన్నీరు పెట్టుకున్నారు.సన్నకారు రైతు అయిన మాటేటి పర్వతాలు ను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక నాయకులు ,ప్రజలు తెలిపారు.